నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

బాధిత కుటుంబానికి పరామర్శ

దేవరకద్ర, మే 3 : దేవరకద్ర మాజీ స ర్పంచ్ మధుసూదన్ శుక్రవారం మృతిచెం దాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మె ల్యే ఆల వెంక టేశ్వర్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ బాధిత కుటుం బాన్ని శనివారం పరామర్శిం చారు. మధుసూదన్ పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివా ళులర్పించారు. పరామ ర్శించిన వారిలో డోకూర్ పవన్‌కుమార్ రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, నాగురావు నామాజీ, నర్సింహ రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, భాస్కర్ రెడ్డి ఉన్నారు.

విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు

పాలమూరు యూనివర్సిటీలో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, పీయూ వైస్ చాన్స్‌లర్

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, మే 3 : పాల మూరు యూనివర్సిటీకి నాణ్యమైన విద్యు త్‌ను నిరంతరం అందిస్తామని మహబూబ్‌న గర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా స్‌రెడ్డి అన్నా రు. పీయూ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ద క్షిణ మండల విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వ ర్యంలో నూతనంగా రూ.286.54లక్షలతో నిర్మిం చనున్న 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేష న్‌కు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. 8నెలల్లోపు సబ్‌స్టేషన్ అందుబాటులోకి రానున్నదని, చుట్టుపక్కల గ్రామాలకు సైతం నాణ్య మైన విద్యుత్ అందుతుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రె డ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, మధుసూదన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ పీవీ రమేశ్, డీఈ లక్ష్మణ్, యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ జీఎన్ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పీయూలో సమస్యలు పరిష్కరించాలి..

పాలమూరు యూనివర్సిటీలో నెల కొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నా యకులు డిమాండ్ చేశారు. శనివారం మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి విన తిపత్రం అంద జేశారు. యూనివర్సిటీ ఎ దుట రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేయాలని వి న్నవించారు.

ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు స్థల పరిశీలన..

ఎమ్మెల్యే యెన్నం శనివారం మహ బూబ్ నగర్ అర్బన్ మండల పరి ధిలో ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు సంబం ధిత అధికా రులతో కలిసి స్థల పరి శీలన చేశారు. అనంత రం కలెక్ట రేట్‌లో ఐఐఐటీ వైస్ చాన్స్‌లర్ ప్రొ ఫెసర్ గోవర్ధన్, అదనపు కలెక్టర్ మోహన్‌రా వు, అర్బన్ తాసీ ల్దార్ ఘాన్సీరాం, సంబంధి త అధికారులతో సమా వేశమయ్యారు.

మొదటి స్థానంలో నిలపడమే ధ్యేయం..

మహ బూబ్‌నగర్ అభివృద్ధికి 3మెగా ప్రా జెక్టులు రానున్నాయని ఎమ్మెల్యే యెన్నం తె లిపారు. క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాకు ట్రిపుల్ ఐటీ రావడం గర్వకారణమన్నారు. రూ.130కోట్లతో మ న్యం కొండ పుణ్య క్షేత్రం అభివృద్ధికి ప్రణా ళిక లు రూపొందించినట్లు తెలిపారు.

సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన..

పాలమూరు, మే 3 : మహబూ బ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ వద్ద నూ తన 33/11కేవీ సబ్‌స్టే షన్‌కు ఎమ్మెల్యే యె న్నం శ్రీనివాస్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

డ్రగ్స్‌తో యువత భవిష్యత్‌కు ముప్పు

మాట్లాడుతున్నా ఏఎస్పీ రాములు

మహ బూబ్‌నగర్, మే 3 : మాదకద్ర వ్యాల విని యోగం యువత భవి ష్యత్‌కు తీవ్ర మైన ముప్పుగా మారు తోందని మహ బూ బ్‌నగర్ అదనపు ఎస్పీ రాములు అన్నారు. శనివారం ఎస్వీఎస్ మెడికల్ కళా శాలలోని సమా వేశ మందిరంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వ హించారు. తెలంగాణ యాంటీ నార్కో టిక్ బ్యూరో నుంచి మహబూ బ్‌నగర్ ఇన్‌చార్జి డీఎస్పీ బుచ్చయ్య పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా దేశంలో డ్రగ్స్ పరిస్థి తులు, నార్కో టెర్రరి జంపై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లా డుతూ మాదకద్రవ్యాల విన యోగాన్ని నివారించేందుకు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అనం తరం విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూ లనపై ప్రతిజ్ఞ చేయించి పోస్టర్లను ఆవిష్క రించారు. కార్య క్రమంలో డీఎం హెచ్‌వో కృష్ణయ్య, ఎస్వీఎస్ మెడికల్ కళా శాల ప్రిన్సి పాల్ జోషి, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, బుచ్చయ్య, మెడికల్ కళా శాల అధ్యాప కులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

- బీఆర్ఎస్ నేతల డిమాండ్

మక్తల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మక్తల్, మే 3 : ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అన ర్హులను ఎంపిక చేస్తే సహించేది లేదని, అర్హులకే అందించాలని బీఆర్ఎస్ నాయకులు చిన్న హన్మంతు, అన్వర్ హుస్సేన్ అన్నారు. శనివారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చి ట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయ కుల పేర్లను ఇందిరమ్మ కమిటీలో చేర్చుకొని, అసలైన లబ్ధిదారులను ఎంపిక చేయడం లేదని ఆరో పించారు. ఫీల్డ్ సర్వే చేస్తున్న అధి కారులు నిష్ప క్షపాతంగా వివరాలు సేకరించి అర్హులను గుర్తించాలన్నా రు. అర్హులకు ఇండ్లు కేటా యిం చక పోతే ఆందో ళనలు చే ప డతామని హెచ్చరించారు. సమా వే శంలో బీఆర్ఎస్ నాయకులు శంకర్, నర్సింహారెడ్డి, రాములు, మొగులప్ప, మన్నన్, శివా రెడ్డి అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు ఇవ్వాలి..

ధన్వాడ, మే 3 : మండలంలోని మంత్రోనిపల్లిలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మాజీ సర్పంచ్ శాంతమ్మ, బీఆర్ఎస్ నాయకులు వెంకటస్వా మి, నర్సిం హులు, ఆంజనేయులు ప్రభు త్వాన్ని డిమాం డ్ చేశారు. శనివారం ధన్వాడలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. మంత్రోనిపల్లికి 12ఇండ్లు మాత్రమే మంజూరు చేసి, అందులోనూ ఆరు గురు మాత్రమే అర్హులు ఉన్నట్లు గుర్తిం చారం అన్యాయమన్నారు.

తాగునీటి మిషన్ ప్రారంభం

జడ్చర్ల టౌన్, మే 3 : పట్టణంలోని వందపడకల సర్కారు దవా ఖానలో దాహార్తిని తీర్చేందుకు వాటర్ కూలింగ్ మిషన్‌ను ప్రారం భించారు. రోగుల సౌక ర్యార్థం వాటర్ కూలింగ్ మిషన్‌ను శనివారం దవా ఖాన సూపరిం టెం డెంట్ చంద్రకళ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏరియా దవా ఖాన అభివృద్ధిలో భాగంగా రూ.4,98,989ల నిధు లను కలెక్టర్ విజయేందిర బోయి మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వాటర్ కూలింగ్ మిష న్‌తోపాటు పేషంట్ల మందులు దాచేందుకు రిఫ్రిజిరే టర్, వీల్ చైర్స్, స్ట్రెచర్లు, కుర్చీలు, కంప్యూటర్లు, ప్రింటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రైతులకు ఇబ్బందులు రానీయొద్దు

నవాబ్‌పేట, మే 3 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసు కో వాలని తాసీల్దార్ శ్రీనివాస్ ఐకేపీ, సింగిల్ విండో సి బ్బందికి సూచించారు. మండలంలోని కొల్లూరు, చౌ డూర్ వరి ధాన్యం కొను గోలు కేంద్రాలను తాసీ ల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరాంనాయక్ పరి శీలించా రు. కార్యక్రమంలో కొల్లూరు సింగిల్‌విండో డైరెక్టర్ నాగ అంజయ్య మహిళా సంఘాల సభ్యులున్నారు.

విద్యార్థులకు సన్మానం

ఊట్కూర్, మే 3 : మండలంలోని వివిధ పాఠశా లలకు చెందిన పలువురు విద్యార్థులు పదో తరగతి ఫ లి తాల్లో టాపర్లుగా నిలిచారు. 560 మార్కులు సా ధించి మండల ప్రథమ స్థానంలో నిలిచిన శిరీష, 555 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థా నంలో నిలిచిన బాలకృష్ణ, డీఎస్సీ-2024లో ఉద్యో గాలు సాధించిన తిమ్మప్ప, రేణమ్మలను శనివారం తపస్ మండలా ధ్యక్షుడు కృష్ణ ఆధ్వర్యంలో సత్కరిం చారు. కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ, జిల్లా సమన్వయకర్త నర్సింగప్ప, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, కిరణ్ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న తపస్ నాయకులు

నష్టపోయిన రైతులకు పరిహారం

గౌతాపూర్ శివారులో నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న డీఏవో వెంకటేశ్

బాలానగర్, మే 3 : మండలంలో ఇటీవల కురి సిన వడగండ్ల వర్షానికి పంటలు నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం తరపున పంట నష్టపరిహారం తప్పకుండా అందు తుందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంక టేశ్ అన్నారు. శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధి కారి వెంకటేశ్, మండల వ్యవసాయశాఖ అధికారి సుజాత గౌతాపూర్, అప్పాజిపల్లి, బోడజానం పేట, కేతిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో వరి పంటలను పరిశీ లించారు. 250ఎకరాలకు పైగా వరి పంటకు నష్టం జరి గినట్లు అధికారులు గుర్తించారు. నష్టంపై ఉన్నతా ధికారులకు నివేదికలు అంద జేస్తామన్నారు.

సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, మే 3 : విజ్ఞానంతో పాటు వినోదం కలగలిపిన సమ్మర్ క్యాంప్‌ను విద్యా ర్థులు సద్విని యోగం చేసు కోవాలని సుద్దాల హను మంతు సాంస్కృతిక వేదిక గౌరవ అధ్యక్షుడు మధు సూదన్‌రెడ్డి ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలోని బాలి కల ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్‌ను శని వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుసూ దన్ రెడ్డి మాట్లా డారు. నిష్ణాతులైన అధ్యాపకులు, డ్యాన్స్ మాస్టర్ల ద్వారా విద్యార్థులు సుశిక్షితులు కావాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది బెక్కెం జనార్దన్, సాంస్కృతి వేదిక ఉ పాధ్యక్షులు కురుమయ్య, ప్రమో ద్‌కుమార్, రాము లు, వెంకటేశ్, జాకీర్‌పాషా, రాములు, శేఖర్, కోటే శ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

7న మెగా వైద్య శిబిరం

మక్తల్, మే 3 : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన మక్తల్ మండలం అను గొండలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వ హిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు డీవీ చారి తెలిపారు. శనివారం ఆయన లయన్స్ క్లబ్ కార్యాలయంలో వైద్య శిబిరా నికి సంబం ధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాములు, లక్ష్మణ్, అంజన్‌ప్రసాద్, శ్రీనివాస్, జయపాల్‌రెడ్డి, నాగరాజ్, శర ణప్ప, పృథ్వీ, రవి కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

నారాయణపేట రూరల్, మే 3 : మండలంలోని బోయిన్‌పల్లి, అప్పక్‌పల్లి గ్రామాల్లో శనివారం న్యాయ వి జ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేశ్, డిఫెన్స్, అసిస్టెంట్ డిఫెన్స్ కౌ న్సిల్ లక్ష్మీప తౌడ్, నాగేశ్వరి హాజరై చట్టాలపై అవగా హన కల్పించారు. మహి ళా రక్షణ చట్టం, బాలకార్మి కుల నిర్మూలన, బాల్యవివాహాలు తదితర అంశాలపై అవగహన కల్పించారు. సింగారం చౌరస్తాలోని మ హిళా సాధికారిత కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జి విం ధ్యానాయక్, అడి షనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ చ ట్టాల గురించి వివరించారు.

సమ్మెను నోటీసు అందజేత

నారాయ ణపేట టౌన్, మే 3 : దేశవ్యాప్తంగా మే 20వ తేదీన నిర్వహించనున్న జాతీయ సమ్మెలో జిల్లా లోని వివిధ పీహెచ్‌సీ పరి ధిలో పనిచేస్తున్న ఆశా కార్య కర్తలందరూ పాల్గొననున్నట్లు డీఎంహెచ్‌వో జయ చంద్ర మోహన్‌కు సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు వెంకట్రామిరెడ్డి, బలరాం, ఆశ యూనియన్ జిల్లా అధ్య క్షురాలు బాలామణి శనివారం సమ్మె నోటీసు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కార్మికవర్గం పోరాడి సాధిం చుకున్న 29కార్మిక చట్టాలను సవరించి, కొన్నిం టిని రద్దు చేసి యజమా నులకు అను కూలంగా నాలుగు లేబర్‌కోడ్‌లు తీసు కొ స్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా మే 20న సమ్మె చేప డుతున్నట్లు తెలిపారు. ఆశా యూని యన్ జిల్లా నేతలు శ్రీదేవి, పార్వతి ఉన్నారు.

సామాజిక సేవలకు ఇద్దరికి డాక్టరేట్

మహ బూబ్‌నగర్, మే 3 : ఎస్సీ, ఎస్టీ, బీసీల సమ స్యలపై పోరాటం చేస్తున్న మహబూబ్‌నగర్‌కు చెందిన మల్లెపోగు శ్రీనివాస్ డాక్టరేట్ పొందారు. శనివారం కన్యాకుమారిలోని స్వామి వివేకానంద కేంద్రం హాల్ లో డాక్టరేట్‌ను గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు అందజేశారు.

గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకుంటున్న మల్లెపోగు శ్రీనివాస్

నారాయణపేట వాసికి డాక్టరేట్

నారాయ ణపేట, మే 3 : నారాయణపేటకు చెందిన ప్రముఖ సామా జిక సేవా కార్యకర్త కాకర్ల భీమయ్య డాక్టరేట్ అవార్డు అందు కున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించిన అమెరికాకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు హైదారాబాద్‌లో శనివారం సంస్థ నిర్వాహ కుల డాక్టరేట్ అవార్డును అంద జేశారు.

డాక్టరేట్ అందుకుంటున్న కాకర్ల భీమయ్య

వెల్కిచర్లలో మహిళ దారుణహత్య

భూత్పూర్, మే 3 : మండలంలోని వెల్కిచర్లలో కొత్తగొల్ల నాగమ్మ(40)ను గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది. సీఐ రామకృష్ణ కథనం ప్రకారం.. నాగమ్మకు 20ఏండ్ల కిందట జడ్చర్ల మండలంలోని పెద్దపల్లికి చెందిన వ్యక్తితో వివాహ మైందన్నారు. కొంతకాలం తర్వాత కుటుంబ కలహాలతో భర్తను వదిలి కూతురుతో కలిసి వెల్కిచర్లకు వచ్చి బంధువులతో కలిసి కూలి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తు న్నది. కాగా, ఐదేండ్ల కిందట కూతురు చనిపో యింది. ఒంటరిగా ఉంటుండగా, శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో హత్య చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాలిక దృశ్యం : కేసు నమోదు

జడ్చర్ల(మిడ్జిల్), మే 3 : మిడ్జిల్ మండలం బో యిన్‌పల్లికి చెందిన బాలిక(16) అదృశ్య మైనట్లు మిడ్జిల్ ఎస్సై శివనా గేశ్వర్‌నాయుడు తెలిపారు. పెద్ద మాన్ దొడ్డికి చెందిన తల్లీ కూతురు కలిసి కొంతకాలం గా బోయిన్‌పల్లిలో అద్దె ఇంట్లో నివాస ముంటున్నా రని తెలిపారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం కూతురు చెప్పకుండా బయటకు వెళ్లి పోయి తిరి గిరా లేదు. ఎక్కడ వెతికినా ఆచూకీ లభించక పోవడంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

అక్రమ ఇటుకబట్టీల యజమానులపై చర్యలు తీసుకోవాలి

నారాయణపేట, మే 3 : మరికల్ మండల కేంద్రంలో అక్ర మంగా నిర్వ హిస్తున్న ఇటుక బట్టీల యజమానులపై చట్టపర మైన చర్యలు తీసు కోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం శనివారం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒరిస్సా, బీహార్ తదితర రాష్ట్రాల నుంచి అక్రమంగా వలస కార్మి కులను దిగుమతి చేసు కొని పని చేయిం చుకుంటున్నారని తెలిపారు. ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న వలస కార్మి కులకు నివాసం, మంచి నీరు, విద్య, వైద్యం తదితర కనీస మైన సౌక ర్యాలు యజమానులు కల్పిం చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని ఆరో పించారు. కూలి కూడా తక్కువ చెల్లిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. వ్యవసాయానికి యోగ్య మైన పొలాల్లో ఇటుక బట్టీలను నిర్వ హించడం సరికాదని, చెరు వుల్లో సారవంత మైన ఒండ్రుమట్టి ఇటుక బట్టీలకు తర లిం చుకుంటున్నారన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట, మే 3 : సైబర్ నేరాలు, దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని షీ టీమ్ పోలీసులు అన్నారు. జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ప్రజలకు సైబర్ నేరాలు, బస్సుల్లో ప్రయాణించేటప్పుడు దొంగతనాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్య క్రమంలో షీ టీమ్ పోలీసులు బాలరాజు, జ్యోతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌రెడ్డి కేసులో మరో నిందితుడి అరెస్ట్

భూత్పూర్, మే 3 : బీజేపీ దేవరకద్ర నియో జకవర్గ ఇన్‌చార్జి కొండా ప్రశాం త్‌రెడ్డి కుట్ర కేసులో శనివారం మరో నిందితుడు పట్టుబడినట్లు డీఎస్పీ వెంక టేశ్వర్లు తెలిపారు. శనివారం భూత్పూర్‌లోని సర్కిల్ కార్యాల యంలో ఇందుకు సంబం ధించిన వివరాలు వెల్లడించారు. కొండా ప్రశాంత్‌రెడ్డి కుట్ర కేసులో ఏ-3 నిందితుడు కర్ణాటకలోని యాద్గీర్ జిల్లా గురు మిట్కల్‌కు చెందిన శ్రీకాం త్(కాంతప్ప) హైదరా బాద్‌లోని బోడుప్ప ల్‌లో టీస్టాల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తు న్నాడన్నారు. ఇదే ప్రాంతంలో మహ బూబ్‌ నగర్‌లోని తిమ్మసానిపల్లికి చెందిన బొట్టు రవి ఆటో నడుపుకుంటూ జీవనం కొనసా గిస్తున్నా డని తెలిపారు. వీరిద్దరూ ఒకరి నొకరు పరి చ యడం కావడంతో కొండా ప్రశాం త్‌రెడ్డిని చంపేందుకు రూ.5లక్షలకు ఒప్పందం కుదు ర్చుకున్నట్లు ఆడియో బయటకు వచ్చిందని డీఎస్పీ పేర్కొన్నారు. ఇదే కేసులో మరో వ్యక్తి అనంత పురం జిల్లాకు చెందిన పవన్ ఉన్నా డని, అతడి కోసం గాలింపు చేస్తున్నట్లు తెలి పారు. శ్రీకాంత్‌ను అరెస్టు చేసి రిమాం డ్‌కు తరలిస్తున్నట్లు వెల్లడించారు. సమా వేశంలో భూత్పూర్ సీఐ రామకృష్ణ, దేవరకద్ర ఎస్సై నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

'నీట్'కు పటిష్టమైన బందోబస్తు

- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

మహ బూబ్‌నగర్, మే 3 : నీట్ పరీక్ష సందర్భంగా ఆదివారం మహబూ బ్‌నగర్ జిల్లాలో పటిష్ట మైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ జానకి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతంలో ర్యాలీలు, సభలు, మైక్‌లతో ఊరేగింపులకు అనుమతి లేదని తెలిపారు. జిల్లాలోని 13 సెంట ర్లలో 4,454 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా, కేంద్రం వద్ద 200 మీటర్ల దూరంలో ఐదు గురికి మించి గుమికూడి ఉండ వద్దని తెలిపారు. పరిసర ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు బంద్ చేయాలన్నారు.

6న మెగా జాబ్‌డ్రైవ్

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, మే 3 : ఈనెల 6వ తేదీన జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్‌పల్లి సమీపంలో గల ఫాతిమా విద్యాల యంలో మెగా జాబ్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారిణి కౌసర్ జహాన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హెచ్‌సీఎల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో టెక్‌బీ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఈ మెగా జాబ్‌డ్రైవ్‌కు 2024-2025 విద్యా సంవ త్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, వొకేషనల్ పూర్తి చేసి మొత్తం 75శాతం మార్కులు కలి గిన విద్యార్థులు అర్హులన్నారు. పదో తరగతి, ఇంటర్ మార్కుల మెమో, ఆధార్‌కార్డు జిరాక్స్, ఫొటో, ఆండ్రాయిడ్ ఫోన్‌తో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8317638406, 7981834205 నెంబర్లను సంప్ర దించాలని పేర్కొన్నారు.

టోల్‌ప్లాజా పేరు మార్చాలి

మక్తల్, మే 3 : టేకులపల్లి శివారులోని జాతీయ రహదారిపై నిర్మించిన టోల్‌ప్లాజా పేరు మార్చి టేకులపల్లిగా నామకరణం చే యాలని శనివారం మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను గ్రామ స్తులు కలిసి విన తిపత్రం అందజేశారు. టేకులపల్లిలో టోల్‌ప్లాజా ఏర్పాటు చేసి కాచ్‌వార్ పేరు పెట్టడం సరికాదన్నారు. వినతపత్రం అంద జేసిన వారిలో నర్సిం హులు, శ్రావణ్ తదితరులు కిష్టయ్య, కిష్టప్ప, అంజప్ప, శివకుమార్, శ్రీను, కురు మూర్తి ఉన్నారు.

నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

నవా బ్‌పేట, మే 3 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగ వంతం చేయాలని ఎంపీడీవో జయరాంనాయక్ కోరారు. మండ లంలోని దేపల్లిలో పైలెట్ ప్రాజెక్టు కింద చేప డుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను శనివారం ఆయన పరిశీలించారు. మెటీ రియల్ నాణ్యత, మేస్త్రీల పనితీరును ఆయన పరిశీలించారు. అనం తరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇండ్ల నిర్మాణం వేగవంతమ య్యేలాచర్యలు తీసు కోవాలన్నారు.

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చిత్రలేఖన పోటీలు

పాల మూరు, మే 3 : జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారా మాంజనేయ గ్రంథాలయ ప్రాంగ ణంలో శనివారం ఉగ్రవాదానికి వ్యతి రేకంగా చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ప్రతిభకనబర్చిన వారికి స్వరాలహరి కల్చరల్ అకాడమీ అధ్యక్షుడు భాగన్న గౌడ్, సీతారామంజనేయ గ్రంథాలయ కార్యదర్శి వెంకటేశ్వరరావు తది తరులు బహుమ తులు అంద జేశారు.

సంతాన సాఫల్య శిబిరం విజయవంతం

మహిళలకు సూచనలు చేస్తున్న వైద్యులు

నారాయణపేట టౌన్, మే 3 : హైదరాబాద్ ఇందిరా ఐవీఎఫ్ హాస్పిటల్ లిమిటెడ్, గీతా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం గీతా హాస్పిటల్‌లో పిల్లలు లేని దంపతు లకు ఉచిత సాఫల్యత శిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ గైనకా లజిస్ట్ శిరీష ఐషా ఫాతిమా, గీత 40మంది స్త్రీలకు కౌన్సిలింగ్ ఇచ్చి సూచనలు చేశారు.

ఊట్కూర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి

ధన్వాడ, మే 3 : ధన్వాడ నుంచి ఊట్కూరుకు వెళ్లేందుకు ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ఊట్కూరు మండలంలోని బిజ్వార్, కొత్తపల్లి, పాతపల్లి గ్రామాలు ధన్వాడ బ్యాంక్‌ల పరి ధిలో ఉన్నాయని, బస్సు సౌకర్యం లేక పోవ డంతో ఇబ్బందులు ఎదు ర్కొంటున్నట్లు వాపో తున్నారు.

యువకుడిపై కుక్క దాడి

ధన్వాడ, మే 3 : మండలంలోని కిష్టా పూర్‌కు చెందిన యువకు డు రాయకోటి శంకర్ శుక్రవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్తుండగా, వీధిలో ఉన్న కుక్క ఒక్కసారిగా దాడి చేసింది. శంకర్ ధన్వాడ ప్రభుత్వ దవా ఖానలో చికిత్స చేయిం చుకున్నాడు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

జడ్చర్ల టౌన్, మే 3 : పట్టణంలోని ఏఎ స్‌ఆర్ గార్డెన్ ఎదురుగా 44వ జాతీయ రహ దారిపై శనివారం ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆంజనేయులు(36) మృతిచెం దాడు. జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్ కథనం ప్రకారం.. కావేరమ్మ పేటకు చెందిన ఆంజనే యులు మేస్త్రీగా పనిచేసేవాడు. శనివారం తెల్లవారుజామున 5గంటల ప్రాంతంలో కావేరమ్మపేట నుంచి పోలేపల్లి సెజ్‌కు వెళ్తున్న క్రమంలో స్థానిక ఏఎ స్‌ఆర్ గార్డెన్ ఎదురుగా కాలినడకన రోడ్డు దాటుతుండగా కర్నూల్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆంజనేయులు తీవ్రంగా గాయపడగా, చికిత్స కోసం జడ్చర్ల దవా ఖానకు స్థాని కులు తరలించారు. పరీక్షించిన వైద్యులు మెరు గైన చికిత్స కోసం ఎస్‌వీఎస్ దవా ఖానాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెం దాడు. మృతుడి భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LONG TERM COACHING

★ BiPC-NEET & MPC-IIT Long Term Coaching Start on June, 1st , SRI CHAITANYA JR. COLLEGE, Hyd. Contact. K. ASHOK REDDY, A.O., Cell:9441884705

NT-MBNR

ప్లాటు విక్రయము

★ మహబూబ్‌నగర్, శ్రీనివాస్ కాలనీలో 30 ఫీట్ల రోడుకు 35 x 46, 187 చ.గజముల ప్లాటు East Fase కలదు. మరియు 40ఫీట్లకు 41 x 45, 201 చ.గజముల ప్లాటు Wast Fase కలదు. వివరాలకు సంప్ర॥ 9700018107-

NT-MBNR

FINANCIAL SERVICES

★Sharing-Properties available for Private Finance and Bank Loans around Hyderabad. Visit at KPHB Office. Ph: 7032631468.

NT-336491-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777748